# 5

# "దేవుడు వారిని అప్పగించెను"

## (1:24-28ఎ)

ఒకసారి, "నా వద్ద శుభ వార్త ఉంది, దుర్వార్త ఉంది. నీకు ఏది కావాలి?"[1] అని ఒక వ్యక్తి నాతో అన్నాడు. తన పాఠకులకు పౌలు "శుభ వార్త" మరియు "చెడ్డ వార్త" కలిగియున్నాడు. విశ్వాసము ద్వారా కృపచేతనే వారు రక్షింపబడగలరనే శుభ వార్త ఉంది. ఏదియెలాగున్నా, మొదటిగా అతడు వారికి చెడ్డ వార్తనిచ్చాడు: దేవుడు లేకుండ, పాపపు ఊబిలోనికి యింకను లోతుగా కూరుకొనిపోతూ, విమోచనకు నిరీక్షించగల స్థితిలో లేకుండాపోయారు. ఈ సత్యం ఎంత కీలకమైనదంటే, దీన్ని స్థాపించడానికి అతడు రెండుకంటె ఎక్కువ అధ్యాయాలను తీసికొన్నాడు (1:18–3:20).

"మనమందరం పాపులమని" సాధారణంగా చెప్పి, పౌలు అప్పుడు సువార్త (శుభ వార్త) లోనికి ఎందుకు దిగలేదు? ఎందుకంటే తాము పాపులమని అనేకమంది ప్రజలు గుర్తించలేదు.

> మొత్తం మీద, తాము చాల మంచివారని అనేకులు తలంచుతారు. వారు పరిపూర్ణులు కాకపోవచ్చు, కాని వారు గొప్ప తప్పులేమీ చేయలేదు. వారు ఎవరిని చంపలేదు లేక ఏ బ్యాంకును దోచుకోలేదు. వారు తమ జంటకు మోసం చేయలేదు లేక తమ బిడ్డలకు అన్యాయం జరిగించలేదు. వారు యథార్థంగాను, కష్టపడి పనిచేసేవారిగాను ఉంటారు, మంచి పొరుగువారై జీవిస్తారు. పాడు, నాశనం చేసే ఏ పాపము చేసినట్టు వారు ఎరుగరు గనుక దేవునితో సరియైన సంబంధం తమకున్నట్టు వారు భావిస్తారు. వారు తమ సొంత ప్రమాణాలను అందుకోలేదని గుర్తించకపోవచ్చు, కాని వారు దేవుని ప్రమాణాలను మాత్రం అందుకోలేదు.[2]

తల నొప్పితో వైద్యుని యొద్దకు వెళ్లి ఒక మాత్రతో దానినుండి ఉపశమనం పొంద నిరీక్షించిన ఒక మనిషిని ఊహించు. దానికి బదులు వెంటనే శస్త్ర చికిత్స చేయాలని వైద్యుడు అతనికి తెలిపాడు – ఆ షాకునుండి మనిషి తేరుకున్న తరువాత, యింతకు శస్త్ర చికిత్సయే ఎందుకు అవసరమో వివరించుమని అతడు వైద్యుని నిలదీశాడు. మానవ జాతి యొక్క ఆత్మ సంబంధమైన "రోగం" ఎంతగా ముదిరిపోయిందంటే కేవలం "నైతిక వాదపు" వైద్యం (అంటే "శ్రేష్ఠమైన జీవితం జీవించడమో" లేక "ఎక్కువ మంచిపనులు చేయడమోలాటి" వైద్యం) సమస్యను బాగుచేయలేదు. (యేసునందు బయలుపరచిన దేవుని కృపగా) "సంపూర్ణమైన ఆత్మ సంబంధమైన శస్త్ర చికిత్స" లేకుండ మానవ జాతి నాశనమైపోతుంది.

పౌలు యొక్క మొదటి పని అన్యజనుల పాపాన్ని ఒప్పించడం. గత పాఠంలో, 1:18–25లో వీని విషయమై అతని తొలి రిమార్కును సర్వే చేశాం. ఈ పాఠంలో, 24వ వచనంవరకు మరలి వచ్చి, 28వ వచనంవరకు వెళ్లదాం.

## విషాదకరమైన నిరాకరణ (1:24, 26, 28)

"దేవుడు వారిని అప్పగించెను" అనే కీలకమైన పద ప్రయోగం ఈ లేఖన భాగంలో మూడుసార్లు కనిపిస్తుంది (24, 26, 28 వచనాలు). (KJVలో "దేవుడు వారిని అప్పగించెను" అని 24, 26 వచనాలలోను, 28వ వచనంలో "దేవుడు విడిచిపెట్టెను" అన్నట్టున్నా, గ్రీకులో మాత్రం ఒకే ప్రయోగం: *paredoken*.) 1:18–32ను అర్థం చేసికొనడానికి గాను, "దేవుడు వారిని అప్పగించెను" అనే భయంకరమైన మాటల్లో గుప్తమైయున్నవాటిని మనం గ్రహించవలసియుంటుంది.

### నిశ్చయమగు హేతువు

ఆ ప్రయోగం కన్పించే ప్రతిసారి, "దేవుడు వారిని అప్పగించెను" అనే దానికి హేతువు యివ్వబడింది. 22, 23 వచనాలలో, ప్రజలు ఎంత బుద్ధిహీనులుగా మారి పోయినట్టు చెప్పబడ్డారంటే, "వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యుల యొక్కయు, పక్షులయొక్కయు, చతుష్పాద జంతువులయొక్కయు, పురుగులయొక్కయు, ప్రతిమాస్వరూపముగా మార్చిరి." "అందువలన దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను" (24 వ.).

25వ వచనంలో వారు "దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి" అని పౌలు చెప్పాడు. అప్పుడు 26వ వచనం ప్రారంభమై, "అందువలన దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు వారిని అప్పగించెను" అని చెప్పింది.

28వ వచనంలో పౌలు యిలా రాశాడు, "మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకపోయిరి గనుక చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్పగించెను." ఈ మూడు లేఖన భాగాల్లో, దేవుని గుర్తించడానికి వారు మొండిగా నిరాకరించడమే ఆయన వారిని అప్పగించేలా బుద్ధి పుట్టించింది – అది విగ్రహారాధనగా పరిణమించింది.

### దైవికమైన ప్రత్యుత్తరం

"దేవుడు వారిని అప్పగించెను" అనడంలో పౌలు అర్థమేమి? "దేవుడు వారిని అప్పగించడంలో" ఆయన ఏమి చేశాడు? "అప్పగించెను" అనేది (*paradidomi*నుండి వచ్చిన *paredoken* అనే) సంయుక్త పదంనుండి తర్జుమా చేయబడింది *para* అనే విభక్త్యర్థకంతో *didomi* అనే ("యిచ్చు"[3]) అనేది కలిసిపోతుంది. *Paradidomi* అంటే "అప్పగించుట," "ఇచ్చివేయుట"[4] అని అర్థం. శిక్ష విధించడానికి సైనికులను, తీర్పు తీర్చడానికి యేసును పిలాతుకు అప్పగించిన సిలువ గాథలోను యిది ఉపయోగించ బడింది (మార్కు 15:1, 15).

పలు తర్జుమాలు “అప్పగించెను” అని 1వ అధ్యాయంలో ఉంది, కాని, కొందరి మనస్సుల్లో “అప్పగించడమనే” దానిలో “దానియందు ఏ మాత్రము అభిలాష లేదు” లేక “దాని గూర్చి ఏ మాత్రము అక్కర లేదు” అనేది గుప్తమైయుంది. దేవుడు పాపులను అప్పగించినప్పుడు, ఆయన యింకను వారి విషయమై శ్రద్ధ కలిగియున్నాడు (2 పేతురు 3:9); ఆయన యొద్దకు తిరిగి వస్తారని ఆయన యింకను నిరీక్షణ కలిగియున్నాడు. ఇది వాస్తవమైయున్నందున, *paredoken* అనే దాని అర్థాన్ని యితర పదాలతో అనేక తర్జుమాలు ఉపయోగించాయి. “దేవుడు వారిని పో విడిచెను” అని LB ఉపయోగించింది (26 వచనం).

అప్పుడు, “దేవుడు వారిని అప్పగించెను” – అంటే, “చేతికి యిచ్చివేసెను,” లేక “కొనిపోయి సొంతగాని కిచ్చెను” అని అనడంలో పౌలు అర్థమేమి? పౌలు పద ప్రయోగాలకు వ్యాఖ్యానకర్తల స్పందన మారుతూ ఉంటుంది,[5] అయితే అధిక సంఖ్యాకులు (ఆలాటి) లేక అదే తీర్మానానికి వచ్చి చేరుకుంటారు. పాపకూపపు సుడిగుండంలో దిగువకు జోగిపోతున్న మానవ జాతిని అడ్డగించడానికి బదులుగా, తాము కోరుకున్నట్టే చేయడానికి దేవుడు పోనిచ్చాడు (ఆదికాండము 6:3 పోల్చి చూడు). “ఎట్టి అవమానకర మైనవాటిని చేయడానికి వారి హృదయం వాంఛించిందో వాటిని జరిగించడానికి దేవుడు వారిని ముందుకు పోనిచ్చెను” అని NLT అంది (24 వచనం). పైగా, వారి చర్యల ప్రతిఫలమునుండి జనులను కాపాడడానికి బదులు, వారు కోరుకొనిన జీవిత విధానం యొక్క సంపూర్ణమైన దండనను అనుభవించడానికి దేవుడు అనుమతించాడు (గలతీయులకు 6:7 చూడు). D. Stuart Briscoe యిలా రాశాడు,

> మానవ జాతి యొక్క చర్యకు జవాబుగా దేవుని స్పందన అన్యదేవత విగ్రహారాధకుల తలల మీదికి అగ్ని గంధకాలను కురిపించడం కాదు. ఆయన ఆనాడు చేసిన దానికంటే వేరైనది కాదు. ఆయన దానికంటే ఎంతో ఎక్కువ సూక్ష్మమైనదియు అనంతముగా ఎక్కువ భయాన్ని కలుగజేయుదానిని జరిగించాడు – తన సొంత చర్య యొక్క విధానాన్ని, తన యిష్టాన్ని కోరుకునే సంపూర్ణమైన హక్కును యిచ్చి ఆ తరువాత వాటి పర్యవసానాలతో జీవించే పరిపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రసాదించాడు.[6]

J. D. Thomas చెప్పిందేమంటే, “దేవుని యొద్దనుండి తొలిగిపోవడానికి నీవు తీర్మానించుకుంటే, నిన్ను నిలపడానికి దూతల సమూహాన్ని ఆయన పంపబోవడం లేదు. అది ఆయన హృదయాన్ని పగులగొట్టుతుంది, కాని ఆయన నిన్ను పోనిస్తాడు.”[7] Richard Rogers దాన్ని యిలా అన్నాడు: “నిన్ను నీవు ఒకదానికి అప్పగించుకుంటే, దేవుడు నిన్ను దానికి అప్పగిస్తాడు. అయన [కోపగించు] కోలేదని కాదు, ఆయన కోపగించు కొనియుండవచ్చు. అదెందుకంటే ఆయన ప్రేమయైయున్నాడు, ఆయన ఆలాటివాడే గనుక.”[8] “మీ చుట్టు చూడండి! దేవుడు తన ఉగ్రతలో, పాప స్వభావం తన మార్గంలో పోనిస్తాడని రుజువులు ఎక్కడంటే అక్కడ ఉన్నాయి. మానవ జాతి దాని సంకటంలో ఉంది” అని ముగ్గురు రచయితలు రాశారు![9]

Eugene Peterson రోమా 1:24 సందేశాన్ని యిలా వ్యక్తపరచాడు: “నీవు కోరుకునేది అదైనట్టయితే, అదే నీవు పొందుతావు అన్నట్టు దేవుడు చెప్పాడు. పందులు

పెంచబడే మురికి చోటులో జీవించడానికి ఎక్కువ కాలం పట్టలేదు ..." (MSG). Peterson యొక్క వర్ణన తప్పిపోయిన కుమారుని ఉపమానాన్ని జ్ఞాపకం చేస్తుంది (లూకా 15:11-32). చిన్న కుమారుడు తన యింటిని విడిచిపెట్టాలని తండ్రి కోరలేదు. ఆ యువకుడు దుఃఖాంతాన్ని ఎదుర్కోబోతున్నాడని ఎరిగియుండినా, అతడు వానిని పోనిచ్చాడు. పౌలు పద ప్రయోగాన్ని వాడితే, కుమారుని స్వార్థపరమైన వాంఛలకు తండ్రి "వానినప్పగించి," పందుల దొడ్డిలోనికి నడిపింపబడే మార్గాన పయనించడానికి వానిని విడిచిపెట్టాడు. తన కుమారునికి బుద్ధి వచ్చి తిరిగి యింటికి వస్తాడనే నిరీక్షణతో తండ్రి ఆ కాలమంతయు వేచియున్నాడు.

నరజాతి "దేవుని విడిచిపోయినవారే" కావచ్చు (ABనందు గుప్తం చేయబడినట్టు), కాని జనులు "దేవునిచే విసర్జింపబడినవారు" కారు. పాపము ఒకని దేవునినుండి వేరు చేసినా (యెషయా 59:1, 2), ఈ జీవిత కాలంలో, పాపి ఎన్నడూ సంపూర్ణంగా దేవునిచే విడిచిపెట్టబడినవాడు కాడు. దేవుని కృపా కనికరములనే దైనిక మాటల మీద పాపభరితమైన లోకము ఎలా ఆధారపడియుందో గుర్తించడం లేదు (మత్తయి 5:45 చూడు). ఏదియెలాగున్నా, మరణంవరకు ఒకడు మారుమనస్సు పొందకయున్నట్టయితే, నిత్యత్వమంతటిలో "దేవునిచే విసర్జింపబడినవాడైయుంటాడు" (2 థెస్సలొనీకయులకు 1:9 చూడు). నశించినవారు "తాము కావాలని కోరుకున్న భయంకరమైన స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తారు" అని C. S. Lewis రాసినప్పుడు అతడు రైటే.[10]

## కలత చెందిన ఫలితాలు (1:24, 25)

తాము కోరుకొనిన దానిని చేయుటకు "దేవుడు వారిని అప్పగించగా" వారు ప్రవర్తనయందు ఎంతగా దిగజారిపోతారో పౌలు రెండు ఉదాహరణలతో సూచించాడు. మొదటిది నిర్దిష్టమైన పాపపు ఉదాహరణ: అవినీతి (24-27 వచనాలు). రెండవది దాని స్వభావంలో ఎక్కువ సాధారణమైనది, దానిని అక్రమముగా తలంచవచ్చు (28-32 వచనాలు). ఈ పాఠంలో మిగిలిన భాగము మొదటి ఉదాహరణ మీద దృష్టి నిలుపుతోంది.

24నుండి 27 వచనాలవరకు మన చర్చను ప్రారంభించక ముందు, ఎవరిని అభ్యంతర పెట్టడమైనా లేక కలవర పెట్టడమో నా ఉద్దేశం కాదని నొక్కి చెప్పనిమ్ము. కొన్ని అంశాలు ఎంతగా కలతపెడతాయంటే, కొన్నిసార్లు మనం వాటిని విడిచిపెట్టాలని పిస్తాయి. అయినా, మానవ పాప బ్రదుకులను చర్చించడంలో పౌలు వెనుకాడనివాడును మోమాటము లేనివాడైయున్నాడు. దేవుని సత్యాన్ని ఉపదేశించడానికి లేక ప్రకటించడానికి సమర్పించుకొన్నవాడు - సర్వసత్యాన్ని ప్రకటించాలి (అపొస్తలుల కార్యములు 20:20, 27 చూడు) - మన మూల వాక్యంలో ఈ భాగాన్ని నేను కవర్ చేయవలసియుంది. మోటుగా ఉండకుండడానికి నేను ఏ ప్రయత్నమైనా చేస్తాను, కాని స్పష్టంగా ఉండడానికి మాత్రం ప్రయత్నించుతాను.

## లైంగిక ప్రవర్తన

రోమా 1:22, 23 వచనాలలో విగ్రహాలను చర్చించిన మీదట, పౌలు యిలా అన్నాడు, "ఈ హేతువుచేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి, తమ శరీరములను పరస్పరము అవమానపరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను" (24 వచనం). "దురాశలు" *(epithumia)* అని తర్జుమా చేయబడిన పదం బలీయమైన ఏ విధమైన వాంఛలనైనా సూచిస్తుంది. అది పవిత్రమైన వాంఛలను సూచించవచ్చు (లూకా 22:15 చూడు), కాని అది సాధారణంగా దుష్ట వాంఛలను సూచిస్తుంది.[11] రోమా 1:24లో "అపవిత్రత" కొరకైన బలీయమైన వాంఛను గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు.

"అపవిత్రత" *(akatharsia)* అని తర్జుమా చేయబడిన పదం "శుద్ధమైన" *(katharismos)* అని అర్థమిచ్చే (*a*) అనే వ్యతిరేకతను చూపే అక్షరాన్ని ముందు తగిలిస్తుంది. గనుక ఆ పదానికి ప్రాథమికంగా "అపవిత్రత" అని అర్థమిస్తుంది (KJV చూడు). ఈ "అపవిత్రత" భౌతికమయ్యింది కావచ్చు, వైదిక సంబంధమైనది కావచ్చు, లేదా నైతికమయ్యింది కావచ్చు.[12] 1:24 సందర్భంలో, ఒక ప్రత్యేకమైన నైతిక అపవిత్రత పౌలు మనస్సులో ఉన్నట్టు సూచింపబడింది. "లైంగిక అపవిత్రతయని" NIV అంటుంది.

నరులు దేవునినుండి దూరమైనప్పుడు, వారు నైతిక కట్టుబాట్లను త్రోసివేస్తారు. మర్యాదగల సమాజానికి ఉండే గురుతులలో (1) హెచ్చయిన లైంగిక హద్దులు లేమి, (2) "లైంగిక స్వాతంత్ర్యం" కొరకైన డిమాండ్, (3) విస్తరించుతున్న లైంగిక మిశ్రిత దాన్ని వెంటాడింది. రోములో, వ్యక్తిగత కామము కొరకైన వెంటాడు పని రాజులా ఏలినట్టు చెప్పబడింది.

విగ్రహములను చేసికొనుట (23 వచనం) 24వ వచనానికి ముందు వచ్చింది. దీని తరువాత విగ్రహములను ఆరాధించుట అనే లేఖన భాగం వస్తుంది (25 వచనం). విగ్రహారాధనకు సంబంధించిన ఈ వచనాల మధ్య లైంగిక అవినీతి కన్పించడం సందర్భ వశమున నేర్పడింది కాదు. విగ్రహ సంబంధమైన గుడులు దేవదాసి వేశ్యలకు నెలవైనవై చెడ్డగా పేరెత్తినవైయున్నాయి – స్త్రీలు, పురుషులు – వెలకొరకు లైంగిక అక్రమ మార్గాలను తొక్కేవారు. విగ్రహారాధకుల మధ్య లైంగిక అవినీతి హద్దులు మించి రేగుతుండేది – వారి దేవాలయపు "ఆరాధనలో" మాత్రమే గాక, వారి అనుదిన జీవితంలోను చోటు చేసికొంది.

## లేఖనానుసారమైన నింద

ఈ అన్య దేవతారాధనా ఆచారాలు దేవుని చిత్తానికి వ్యతిరేకమైనవి. నిర్గమకాండము 20లో, దేవుడు పది ఆజ్ఞలను యిచ్చినప్పుడు, ఏడవ ఆజ్ఞ ఏమంటే – "వ్యభిచరింపకూడదు" అనేది (14 వచనం; రోమా 13:9 చూడు). దానిని వెంబడించిన అధ్యాయాలలో, సాధారణమైన లైంగిక పాపాలతో చేర్చి ఆ ప్రాథమిక ఆజ్ఞ విస్తరింపజేయబడింది (లేవీయకాండము 18:6–23 చూడు). పాత నిబంధనలో, దేవుడు అంగీకరించిన వివాహ బాంధవ్యానికి[13] వెలుపల లైంగిక బాంధవ్యాలు నిరాశపరచబడ్డాయి సరిగదా అవి

శిక్షావిధిగా పేర్కొనబడ్డాయి కూడ (ద్వితీయోపదేశకాండము 22:22 చూడు).

"లింగము" అనే పదం తర్జుమాల్లో అరుదుగా కన్పిస్తుంది, కాని ఆ అంశం మీద చెప్పడానికి బైబిలుకు చాలావుంది (ఉదాహరణకు, సామెతలు 5:1–6; 7:6–27; పరమగీతము). ఎక్కువసార్లు (మనం కూడా చేస్తున్నట్టే), లైంగిక చర్యను మృదువైన మాటల్లో వాక్యం ఉపయోగిస్తుంది. బహు సామాన్యమైన మాటలలో ఒకటి "కూడినప్పుడు" – "ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు[14] అతని భార్యయైన హవ్వ గర్భవతియై" (ఆదికాండము 4:1ఎ; KJV; లూకా 1:34; మత్తయి 1:25లను చూడు; KJV). మిగిలిన ప్రయోగాలలో "జతపరచబడినవారు," "ఏక శరీరముగా" చేయబడ్డారు (ఆదికాండము 2:24; మత్తయి 19:5; ఎఫెసీయులకు 5:31).

క్రొత్త నిబంధనలో, భార్య భర్తల మధ్య, లేఖనానుసారమైన వివాహంలో, లైంగిక బాంధవ్యాన్ని దేవుడు అంగీకరించాడు, ప్రోత్సహించాడు (హెబ్రీయులకు 13:4; 1 కొరింథీయులకు 7:2–5). ఆ బాంధవ్యానికి వెలుపల, దైవికమైన ఏర్పాటును వక్రమైనదిగా ఎంచి శిక్షార్హమైనట్టు సూచింపబడింది. అవివాహితులైన యిద్దరికి మధ్య జరిగే లైంగిక సంబంధం సాధారణంగా "జారత్వమని" పేర్కొనబడింది. భర్తగల ఒక స్త్రీతో భార్యగల ఒక పురుషుడు శయనించితే, దాన్ని "వ్యభిచారమన్నారు"[15] (రోమా 7:3 చూడు). ఇలాటివి మరియు యితరమైనవి దైవ ప్రేరేపితులగు రచయితలచే తీవ్రంగా ఖండించబడ్డాయి (లూకా 16:18; అపొస్తలుల కార్యములు 15:20; గలతీయులకు 5:19–21; 1 థెస్సలొనీకయులకు 4:2–5).

## తీవ్రమైన అక్కర

పౌలు దినాల్లో, ఒక సమాజము దేవునినుండి దూరమయ్యిందనడానికి ఒక గుర్తు లైంగిక వాంఛను ప్రోత్సహించడం, లైంగిక సంబంధమైన సంకరత (మిశ్రమము)ను అనుమతించడం. మనం నివసించే లోకాన్ని గూర్చి అది ఏమి చెప్తుతుంది?[16] పుస్తకాలు, సినిమాలు, టి.వీలు, ఆఖరికి పాటలు సహితం లైంగిక సందేశంతో మనలను ఫిరంగి గుండ్లుగా మోగిస్తాయి. వివాహానికి వెలుపల లైంగిక సంబంధం సాధారణమైనది గాను, ప్రకృతి సిద్ధమైనది గాను, బహుగా కోరదగినది గాను చిత్రింపబడుతుంది. వివాహానికి ముందు లైంగిక సంబంధం లేని యువకులు అసామాన్యమైనవారుగా భావించబడతారు. లౌకికమైన మనస్సుగలవారికి, పెండ్లాడదామని అనుకొనడం, వివాహంగా అది పరిణమించినా, పరిణమించకపోయినా, "కలిసి జీవించడం" మరో మెట్టుగా తయారయ్యింది. పేతురు, యూదాలనుండి ఒక ప్రయోగాన్ని అప్పు తెచ్చుకొంటే, ఆలాటి వారు "వివేక శూన్యములగు మృగములవలె" ఉంటారు (2 పేతురు 2:12; యూదా 10). ఈలాటి జీవిత విధానాన్ని అవ్వ ఎక్కువ రంగులతో వర్ణిస్తుంది. "వారికి వీధి కుక్క నీతి ఉంది" అని ఆమె అంటుంది.

బాధింపబడినవారినుండి నేనొక ఆక్షేపణను వింటున్నాను: "నీవు మా గురించి కఠినమైన మాటలు పలుకనేల? మేము ఎవరినీ బాధించడంలేదు!" జవాబు అవును నీవలా చేస్తున్నావు. నీవు నీ కుటుంబాన్ని, నీ మీద అక్కర చూపుతున్నవారిని బాధిస్తున్నావు.

పైగా, మేము జీవిస్తున్న ఈ లోకాన్ని నీవు బాధపరచుతున్నావ్. వివాహ బాంధవ్యానికి వెలుపల లైంగిక సంబంధం సమాజానికి మూల రాళ్లయిన వివాహాన్నీ, గృహాన్నీ బలహీనపరచుతుంది.

అంతేకాదు, నీవు గుర్తెరిగావో లేదో, కాని నీకు నీవే హాని చేసికొంటావు. "తమ హృదయ దురాశలను అనుసరించి నడుచుకొనుటకు" దేవుడు ఎప్పుడు వారిని అపవిత్రతకు అప్పగించాడో, "అప్పుడే తమ శరీరమును పరస్పరము అవమానపరచుకునే విషాదకరమైన ఫలితం వస్తుంది"[17] (రోమా 1:24). తరువాత, రోమా పత్రికలో, "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునగు సజీవయాగముగా తమ శరీరాలను సమర్పించుకొనుడని" పౌలు తన పాఠకులను పోటీపడమంటున్నాడు (12:1). వేరొక చోట, దేహము "పరిశుద్ధాత్మలకు ఆలయమైనట్టును," "[మన] దేహా[ల్లో] దేవుని మహమపరచవలె నన్నట్టును" పౌలు సూచించాడు (1 కొరింథీయులకు 6:19, 20). వివాహానికి ముందు లైంగిక సంబంధంలో ఒకడు దిగినప్పుడు, తన దేహాన్ని పరిశుద్ధాత్మకు ఆలయముగా, ప్రేమకు సమర్పించుకున్న దానికి బదులు, అపవాదికి ఆలయంగాను, కామేచ్ఛకు సమర్పించుకున్నవాడుగాను అతడు నిలిచిపోతాడు. "దేహము జారత్వముకొరకు కాదు ప్రభువు కొరకేయని" పౌలు అన్నాడు. "జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడు" (1 కొరింథీయులకు 6:13, 18).

## భయంకరమైన వినాశనం (1:26, 27)

### సలింగ లైంగిక సంబంధపు తికమక

విగ్రహారాధనపై పౌలు మరొక తీరులో వ్రాసి (1:25), సమాజం చేరుకున్న లైంగిక సంబంధమైన, ప్రత్యేకమైన పాపానికి ఉదాహరణనిచ్చాడు. అతడిలా అన్నాడు,

> అందువలన దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు వారిని అప్పగించెను. వారి స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి. అటువలె పురుషులు కూడ స్త్రీయొక్క స్వాభావికమైన ధర్మమును విడిచి, పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు, తమ తప్పిదమునకు తగిన ప్రతి ఫలమును పొందుచు ఒకరియెడల ఒకరు కామతప్తులైరి (26, 27 వచనాలు).

ఇక్కడ వర్ణింపబడిన పాపాన్ని గుర్తించడంలో పాఠకులకు తొందర ఏమీలేదు. బైబిలులో బహు స్పష్టమైన, బహు బలీయమైన ప్రస్తావన సలింగ లైంగిక సంబంధాన్ని గూర్చి చేయబడింది (దీనికి సంబంధించిన లేఖన భాగాల కొరకు 1 కొరింథీయులకు 6:9, 10; 1 తిమోతి 1:8–10; ఆదికాండము 19:1–28; లేవీయకాండము 18:22; 20:13; ద్వితీయోపదేశకాండము 23:17, 18).

"Homosexuality" లోని "homo" అనేది *homos* అనేది గ్రీకు పదంనుండి

వచ్చింది, అంటే "సజాతి" లేక "ఒకే రకమైన" అని అర్థం. ఆలాగున "సలింగ లైంగిక సంబంధం" అనేది ఒకే లింగానికి సంబంధించినవారి మధ్య లైంగిక సంబంధాన్ని సూచిస్తుంది (యిద్దరు పురుషులు లేక యిద్దరు స్త్రీలు). ఇతర లింగంతో "లైంగిక సంబంధం" (*heteros* అనే గ్రీకు పదానికి "వేరైన" అని అర్థం). పురుష సంయోగులను "gay" అని, స్త్రీ సంయోగులను "లెస్‌బియన్స్" అని తరచుగా పిలుస్తారు. క్రీ.పూ. 6వ శతాబ్దంలో స్త్రీ సలింగ లైంగిక సంబంధం Lesbos అనే దీవిలో బహుగా జరిగి యుండడాన్ని బట్టి, స్త్రీ సలింగ లైంగిక సంబంధులు అలా పిలువబడ్డారు.

రోమా 1:26, 27లో పౌలు సలింగ లైంగిక సంబంధులను గూర్చి మాటలాడడం లేదని కొందరంటారు. ఇంతకంటే అతడు యింకా ఎలా స్పష్టంగా ఉండగలడో చూడడం కష్టమౌతుంది: "... స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి. ... పురుషులు కూడ ... పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు ... ఒకరియెడల ఒకరు కామతప్తులైరి." "స్త్రీలు యిక నేమాత్రము సహజమైన మార్గంలో లైంగిక సంబంధాన్ని కోరలేదు. ... పురుషులు కూడ అదే విధంగా ప్రవర్తించారు. వారు స్త్రీలతో లైంగిక సంబంధాన్ని నిలిపివేసి, యితర పురుషులతో బలీయమైన లైంగిక వాంఛలను కలిగియుండిరి" అని CEV అంది.

**పరలోక సంబంధమైన శిక్షావిధి**

రోమా 1:26, 27లు సలింగ లైంగిక సంబంధాన్ని చర్చించుచున్నది విదితమై యుండుట మాత్రమే గాక, అట్టిది దేవుని చిత్తానికి భిన్నమైనదని కూడ విదితమైయుంది. "దిగజారిన వాంఛల" ఫలితమే సలింగ లైంగిక సంబంధమని పౌలు చెప్పాడు (26 వ.). "గొప్ప ఆశ" అని (*pathos* నుండి) వచ్చిన పదం క్రొత్త నిబంధనలో ఎల్లప్పుడు చెడ్డ భావంతోనే ఉపయోగించబడింది.[18] "దిగజారిన" (తుచ్ఛమైన) (*atimia*నుండి) అంటే "అవమానకరమైన" లేక "అమర్యాదయైన" అనే అర్థం యిస్తుంది.[19] "అగౌరవమైన వాంఛలు" అని Phillips అంటుంది.

సలింగ లైంగిక సంబంధం "అస్వభావికమైనదని" పౌలు సూచించాడు (26 వచనం). ఇది "సంకుచితమైన మనస్సుగల సువార్తికుని" తీర్పు కాదు, కాని ప్రభువు యొక్క అపొస్తలుని దైవ ప్రేరేపితమైన ప్రకటనయైయుంది. "అస్వభావికమైన" అనేది రెండు గ్రీకు పదాలనుండి తర్జుమా చేయబడింది: "వ్యతిరేకము" అని అర్థమిచ్చే *(para)* "స్వభావము" అనేది *(phusis).* ఈ ప్రయోగానికి అక్షరార్థం "స్వాభావిక విరుద్ధమైన" అనేది (KJV చూడు). "ప్రకృతి విరుద్ధమైన, అసామాన్యమైన" అని AB అంది. పురుషులు పురుషులతో లైంగిక సంబంధం కలిగియుండడం కుదరదని మానవ శరీర నిర్మాణ శాస్త్రం ఎరిగిన ఎవనికైనా తెలుసు. పాపము మానవ జాతిని జంతువులకంటెను హీనంగా దించిన సంగతిని నేను ముందుగనే తెలిపాను. నేను వ్యవసాయదారుల సమాజాల్లో ఎదిగాను. ఒక ఎద్దు ఒక ఎద్దుకు ప్రేమను కనుపరచినట్టు, ఒక పుంజు మరియొక కోడి పుంజుతో సంయోగించ జూచినట్టు నేనెక్కడ చూడలేదు.

స్త్రీలు స్వాభావికమైన ధర్మము విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమునకు

"మార్చుకున్నట్టు" పౌలు అంటాడు (26 వచనం). "అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు ... మార్చిరి" అని 23వ వచనంలో అన్నట్టు యిక్కడ కూడా "మార్చిరి" అనే గ్రీకు పదం ఉపయోగించబడింది. పురుషులు దేవునిని విగ్రహములకు అమ్ముకొన్నట్టు, స్త్రీలు పురుషులతో కలిగియుండవలసిన సహజమైన సంబంధాలను స్త్రీలతో పెట్టుకున్నారు.

పురుషులైన హోమోసెక్సువల్స్‌కు సంబంధించి, "పురుషులు కూడా స్త్రీ యొక్క స్వాభావిక ధర్మమును విడిచినట్టు" పౌలు చెప్పాడు[20] (27 వచనం). "విడిచి" అని తర్జుమా చేయబడిన పదం *(aphiemi)* అనే బలమైన పదంనుండి వచ్చింది.[21] *(Apo)* "నుండి" అనేది *(hiemi)* "పంపుట" అనేదానితో ఏకమైన సంయుక్త పదమైయుంది. "పంపివేయుట, (ఒక స్థితినుండి) తొలగించుట" అని అర్థం.[22] పురుషులైన సలింగ లైంగిక సంబంధులు స్త్రీలతో ఉండే సహజమైన సంబంధాన్ని నిరాకరించారు.

వారు యిలా ఎందుకు చేశారు? ఎందుకంటే, "వారు ఒకరియెడల ఒకరు కామతప్తులైరి" (27 వచనం). "తప్తులైరి" అనేది *ekkaio*నుండి వచ్చింది. *(Ek)* అనే దానితో *(kaio)* "మండిరి" అనేది అధికం చేస్తుంది. "అభిలాష" వాంఛ (*orexis*)ను "కామము" అని కూడా తర్జుమా చేయవచ్చు (KJV చూడు). "పురుషులు మంట పెట్టబడ్డారు" (కాలిపోతూ, కరిగిపోతూ) కామంతో అని AB అంది. వారు తమ వాంఛను వశపరచుకొనుటకు బదులుగా, వారి వశాన్ని మించి రేగునట్టుగా సలింగ లైంగిక సంబంధికులు అనుమతించారు.

మరల, "అవాచ్యమైనవి" సలింగ లైంగిక సంబంధులు చేస్తుండినట్టు పౌలు నిందించాడు (27 వ.). "అవాచ్యమైన" *(aschemosune)* అనేది – "మానవ ప్రవర్తనలో మానాభిమానం గల" దానికి వ్యతిరేకమైనది.[23] పౌలు ఏకవచనాన్ని వినియోగించాడు. NASB అనే తర్జుమా యొక్క నా ప్రతిలో "అవమానకరమైన కార్యము" అని ఉంది. సలింగ లైంగిక సంబంధులు గర్వపడేదానికి బదులు, సిగ్గుపడాలి.

చివరిగా, 27వ వచనానికి చివరిలో, సలింగ లైంగిక సంబంధానికి "తప్పిదము" అనే పదాన్ని పౌలు ఉపయోగించాడు. "తప్పిదము" *(plane)* అనే పదం అంటే, "సిద్ధాంతంలో గాని ... నడతలో గాని తిన్నని మార్గమును విడచుట" అని అర్థం.[24] సలింగ లైంగిక సంబంధులు సరియైన మార్గంలో కాదు, తప్పు మార్గంలో ఉన్నారు.

పౌలు పాడుచేసేలా తప్పు మోపినా, తమ సలింగ లైంగిక సంబంధాన్ని సమర్థించుకొనడానికి యింకను ప్రయత్నిస్తారు. రోమా 1:26, 27ల్లో ఉన్న "స్వాభావిక," "అస్వాభావిక" అనే మాటలను కొందరు పట్టుకొంటారు. సలింగ లైంగిక సంబంధం ఎవరికి "స్వాభావికమైయ్యిందో" వారిని ఖండించడానికి పౌలు ఉద్దేశించలేదు. అయితే సలింగ లైంగిక సంబంధం ఎవరికి "అస్వాభావికమయ్యిందో" వారికి మాత్రమే అది సూచింపబడిందని వారు నిగ్గతీస్తారు. మరో మాటల్లో (వారేమంటారంటే), విభిన్న లైంగిక సంబంధులు సలింగ లైంగిక సంబంధం గలవారుగా అయితే వారిని పౌలు గద్దించాడు. Douglas J. Moo యిలా రాశాడు,

ఈ భావనతో ఉన్న సమస్య ఏమంటే, దాని సరియైన పూర్వ చరిత్రకు వ్యతిరేకంగా

"స్వాభావికమైన" అనే పౌలు భాషను గ్రహించడంలో తప్పిపోవడమే. మరొక యూదుల రచయితవలెనే పౌలు ఈ పదాన్ని ఉపయోగించాడు – దేవునిచే నియమింపబడిన సహజమైన క్రమాన్ని సూచించడానికి. ఉదాహరణకు, చరిత్రకారుడైన జోసీఫసు "భార్యతో సహజమైన సంపర్కం కాక [మోషే] ధర్మశాస్త్రానికి ఏ విధమైన లైంగిక సంబంధం ఎరుగదని" రాశాడు (*Against Apion* 2.24). ఈ భాగంలో, "స్వాభావిక మైన" అనేది వ్యక్తిగతమైన మానవ స్వభావానికి గాని లేదా సాధారణ అభిప్రాయ దృష్టికి గాని కాక దేవుడు లోకాన్ని చేసినట్టుగా. స్త్రీ పురుషులుగా నరులను చేసిన సృష్టి ఉద్దేశాన్ని అతిక్రమించేది సలింగ లైంగిక సంబంధమైయుంది.[25]

" 'స్త్రీ' *(thelys)* మరియు 'పురుషుడు' *(arsen)* అని పౌలు రెండు గ్రీకు పదాలను వాడడంలో దైవికమైన మానవ సృష్టిని ఈ రెండు వర్గాలుగా నొక్కి చెప్పుతూ, ఈ వ్యత్యాసం నుండి తగిన లైంగిక ప్రవర్తన నడవాలని గుప్తం చేశాడు" అని Moo గుర్తించాడు.[26]

"ప్రకృతి" మరియు "స్వాభావికము" అనే పదాల మీద కూడా John R. W. Stott కామెంట్ చేశాడు:

… నామవాచకమైన "సహజ గుణము" అను నామవాచకాన్ని "నా" స్వభావం అనే విశేషణమైన "సహజమైన" అనే దాన్ని నాకేది సహజంగా కన్పిస్తుందో అని వ్యాఖ్యానించే స్వాతంత్ర్యం మనకు లేదు. దానికి భిన్నంగా, ([*phusis* or] *physis* "స్వాభావికమైన") అంటే దేవుడు సృజించిన క్రమము. సృష్టికి వ్యతిరేకంగా పని చేయడం అంటే దేవుడు స్థాపించిన క్రమాన్ని ఉల్లంఘించడమని అర్థం అయ్యున్నప్పుడు, "స్వభావాన్ని బట్టి" ప్రవర్తించడమంటే, "సృష్టికర్త యొక్క ఉద్దేశాలను బట్టి ప్రవర్తించడమని అర్థం." … ఇది ఏమైయుండిందంటే, ఆదికాండం మనకు చెప్పుతుంది మరియు యేసు స్థిరపరచారు: "సృజించినవాడు ఆదినుండి 'వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు' 'ఇందు నిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరు ఏక శరీరముగా ఉందురు.' కాబట్టి వారికను ఇద్దరు కాక ఏకశరీరముగా ఉన్నారు. …" "ఏక శరీరపు" అనుభవం వేరైన లింగముల ఏక పత్నీ సందర్భంలో మాత్రమే ఈ దేవుని కార్యం స్థాపించబడింది. (ఎంత ప్రేమగాను, అప్పగించుకొన్నది గాను అది చెప్పుకున్నా) సలింగ లైంగిక భాగస్వామ్యం "స్వాభావిక విరుద్ధమైనది," వివాహానికి అది ఎన్నడు న్యాయ సమ్మతమైన వేరు మార్గమై యుండనేరదు.[27]

"సలింగ లైంగిక సంబంధులు" చేసినా లేక "భిన్న లింగ లైంగిక సంబంధులు" చేసినా – వాస్తవమేమంటే పౌలు సలింగ లైంగిక కార్యాలను ఖండించాడు. అపొస్తలుడు అంత గట్టిగాను, స్పష్టంగాను ఎందుకు మాట్లాడియుంటాడు? తన కాలంలోని అన్యజనుల మధ్య సలింగ లైంగిక సంబంధము మరియు లైంగిక యితర తప్పు దారులు సహజమై యుండేయి. మొదటి 15 మంది రోమా చక్రవర్తులతో 14గురు బహిరంగంగా ఒప్పుకొన బడిన సలింగ లైంగిక సంబంధులు.[28] గ్రీకు తాత్వికులలో అనేకులు లైంగిక దారి తప్పినవారే.

తాను రాసినప్పుడు ఎలాగో పౌలు మాటలు నేడును అంతగా యుక్తమైయున్నాయి. ఎంతో కాలం క్రిందట కాదు, అనేక నాగరికతలలో, సలింగ లైంగిక సంబంధం (లేక అది పిలువబడినట్టు "సోడమి") ప్రకృతికి (స్వభావానికి), మానవ జాతికి, నాగరికతకు

విరోధమైన నేరంగా భావించబడేది. ఇటీవల సంవత్సరాలలోనైతే, సలింగ లైంగిక సంబంధానికి అనుకూలమైన ప్రచారంతో ఫిరంగుల ధ్వనిగా పేల్చివేయబడ్డాం. సలింగ లైంగిక సంబంధులు మొదట్లో సహింపుకొరకు తరువాత దయకొరకు అడిగారు. మరియు ఇప్పుడైతే వారి "వేరు విధమైన జీవిత విధానమనబడేదానికి" సంపూర్ణమైన అంగీకారానికిని ఆమోద ముద్రకును తక్కువైన దేనితోను వారు సంతృప్తి చెందకున్నారు.[29] జనాభాలో వారు అల్ప శాతాన్ని మాత్రమే సూచిస్తుంటారు, కాని సినిమాలనుండి గాని టివి ప్రదర్శనలనుండి గాని దీనిని ఎవడు తెలిసికోలేడు – అక్కడే ఎక్కువ శాతం "గే" పాత్రలు మరియు "గే" తంత్రాలుంటాయి.

రాజకీయవేత్తలు, సలింగ లైంగిక సంబంధులను వారి ఉద్యమాన్ని బలపరచాలని ఆసక్తి చూపుతున్నారు. లిబరల్ మత శాఖలవారు "గే" మత నాయకులను "అభిషేకించారు." దేవుని వాక్య ఉపదేశాన్ని ఎదిరించేవారిని ఎవరైనా వ్యతిరేకించితే, అట్టివారిని ప్రేమలేనివారు, పరపక్ష ద్వేషులు, సంకుచితమైనవారని చిత్రిస్తారు. సలింగ లైంగిక సంబంధుల "హక్కులను" ప్రశ్నించే సాహసం గలవారిని వర్ణించే పదం కూడా ఉంది: "homophobic." సలింగ లైంగిక సంబంధులకు భయపడేవారికి ఒకనాడు ఈ పదం వాడబడింది; ఇప్పుడు సలింగ లైంగిక సంబంధుల జీవిత వైఖరిని ఖండించేవారికి వర్తింపజేయబడుతుంది.[30]

సలింగ లైంగిక సంబంధులకు వ్యతిరేకంగా మాట్లాడడం "రాజకీయంగా లబ్ధి చేకూరక పోవచ్చు" లేదా ప్రజాభిమానం సంపాదించుకొనడం కాకపోవచ్చు, కాని అవి ఎల్లప్పుడు ఏమంటాయో, లేఖనాలు అవే అంటాయి, సలింగ లైంగిక సంబంధం తప్పు. సలింగ లైంగిక కార్యములు పాపము.

**హానికరమైన పరిణామాలు**

తమ యిచ్ఛలను సంతృప్తిపరచుకొనడానికి దేవుడు "జనులను అప్పగించినప్పుడు," అనుభవించే ఫలితాలు సలింగ లైంగిక సంబంధానికి పరిపూర్ణమైన ఉదాహరణలుగా పౌలు భావించాడు. "పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు" అని అతడన్న తరువాత, "తమ తప్పిదమునకు తగిన ప్రతిఫలము పొందుచు [అక్షరార్థంగా, 'తమయందు,' KJV చూడు]" (రోమా 1:27).

"వారి తప్పిదమునకై తగిన ప్రతిఫలము పొందుచు" అని పౌలు మాట్లాడినప్పుడు, సాధారణ జనాభాకంటె సలింగ లైంగిక సంబంధం గలవారి మధ్య లైంగికంగా అంటించబడే వ్యాధులు అధికంగా ఉంటాయని అతని మనస్సులో ఉండియుంటుందా? 27వ వచనం యొక్క చివరి భాగాన్ని మనం చదివినప్పుడు, AIDS కేవలం సలింగ లైంగిక సంబంధులకే పరిమితం కాకపోయినా, దాన్ని గూర్చి ఆలోచించకుండడం కష్టం – సమాజం మీద పాడుచేసే ప్రభావం దానికుంది.

సలింగ లైంగిక సంబంధాన్ని అభ్యసించేవారి వ్యక్తిత్వం మీద వ్యతిరేక ప్రభావాన్ని పౌలు సూచిస్తున్నట్టు అనేకమంది రచయితలు తలంచుతారు (Phillips చూడు). అపొస్తలుని మాటలు "స్పష్టమును పోలికను విషాదకరంగా పోగొట్టుకొనుటను ...

జీవితంలో ఒకని పాత్ర యొక్క అనిశ్చయతను సూచిస్తున్నాయి" అని Charles Swindoll తీర్మానించాడు.[31] నీవు ఎవరివో గ్రహించడంలోని అత్యవసరమైన భాగం ఏమంటే, "నేను మగవాడిని" లేక "నేను స్త్రీని" అని చెప్పుకోగలగడం. దేవుని ఏర్పాటునుండి నరులు తొలిగిపోయినప్పుడు, స్పష్టత తగ్గిపోయి అస్పష్టమైన స్థితికి చేరుకుంటుంది. "నేనెవరినో నాకు తెలియదు" అంటూ దిగ్భ్రమచెందిన వ్యక్తి ఫిర్యాదు చేసిన దృశ్యం మనకు ఉంటుంది! సలింగ లైంగిక సంబంధం "సాధారణంగా భయము, ఒంటరితనము, తిరస్కరింపబడడం మరియు దోష భరితంతో" కూడ ఉంటుందని F. LaGard Smith అన్నాడు.[32]

వారి జీవిత విధానం ప్రభువుకు అంగీకారం కాదనే తెలివితో పాటు, సలింగ లైంగిక సంబంధులు తమ తప్పిదమునకైన ప్రతివిధమైన "దండనను" అనుభవిస్తారని కేవలం పౌలు మనస్సులో ఉండవచ్చు. AB, 27 చివరి భాగాన్ని యిలా పొడిగించింది: "సలింగ లైంగిక సంబంధిత కార్యములలో మునిగినవారు తమ సొంత శరీరాలలోను, వ్యక్తిత్వాలలోను అనివార్యమైన ఫలితాలను, దండనను తమ తప్పిదమునకై అనుభవిస్తారు." "పాపము యొక్క సరియైన ఫలితాలు (ఎల్లవేళలా) ముందుగా చెప్పగలవి కావు, కాని అవి తప్పించుకోజాలనివై ఉంటాయని"[33] ఒక వ్యక్తి అన్నాడు.

సలింగ లైంగిక సంబంధులు ఏది అనుభవించినా, అది "దండనగా" తన పాఠకులు గ్రహించాలని పౌలు కోరాడు. అది వారు సంపాదించుకొన్నది (6:23ఎ చూడు) వారు తమ తప్పిదమునకై తగిన "ప్రతిఫలము" అనుభవిస్తారు (1:27), తగిన జీతము (NEB), వారు పాత్రమైన "శిక్షను" అనుభవిస్తారు (TEV).

**మనఃపూర్వకమైన అక్కర**

సలింగ లైంగిక సంబంధులు బాధపడుతున్నప్పుడు, మనం ఆనందించాలని దాని అర్థమా? సొదొమలోని సలింగ లైంగిక సంబంధులు లయపరచబడుతున్న సంగతి అబ్రాహాముకు చెప్పబడినప్పుడు, అతడు ఆనందించలేదు; కాని, అతడు వారి కొరకు ప్రార్థించాడు (ఆదికాండము 18). సువార్త పాపుల పట్ల ఉన్నట్టే, సలింగ లైంగిక సంబంధుల పట్లను అదే అక్కర కనుపరచాలి. తిమోతికి పౌలు యిచ్చిన ఆదేశాలు ప్రత్యేకంగా తగినట్టు కన్పిస్తాయి:

> సత్యవిషయమైన అనుభవజ్ఞానము వారికి కలుగుటకై, దేవుడొకవేళ ఎదురాడువారికి మారుమనస్సు దయచేయును, అందువలన ... ప్రభువుయొక్క దాసుడు అట్టివారిని సాత్వికముతో శిక్షించుచు, జగడమాడక అందరియెడల సాధువుగాను బోధింప సమర్థుడుగాను, కీడును సహించువాడుగాను ఉండవలెను (2 తిమోతి 2:24-26).

అప్పుడు, వారు మారుమనస్సు పొందితే, వారిని ఆనందంతో తిరిగి అంగీకరించడానికి మనం సిద్ధంగా ఉండాలి.

ఈ చర్చను ముగించడానికి ముందు, ఈ పాఠాన్ని చదువుతున్న ఏ సలింగ లైంగిక సంబంధం గలవారుంటే, నేను వారికి యిక్కడ కొన్ని మాటలు చెప్పవలసియుంటుంది.

బైబిలు ఏమి ఉపదేశిస్తుందో మీరు (బాధాకరంగా) ఎరిగియుండవచ్చు, కాని ఈ విషయంలో మరి మీకు ఏ విధమైన ఏరి తీసికోగల స్వాతంత్ర్యం కూడ లేదని మీరు నమ్మవచ్చు. "దేవుడు నిన్ను సలింగ లైంగిక సంబంధిగా" చేశాడని కూడ నీవు చెప్పబడియుండవచ్చు. మరియు నీవు అద్దెయున్నావు అలాగే ఎల్లప్పుడు ఉండబోతావు. నేను వైద్యుడను కాను, మనో తత్వ శాస్త్రవేత్తను కాను. గనుక "నీ కణాల్లో" ఏ మేరకు సలింగ లైంగిక సంబంధిగా ఉంటావో, మరియు ఏ మేరకు యిది నేర్చుకున్న ప్రవర్తనయో నేను చెప్పలేను. ఏదియెలాగున్నా, దేవుని సహాయముతో, జనులు సలింగ లైంగిక ప్రవర్తనను విడిచినవారిని నేనెరుగుదును.

"సలింగ లైంగిక సంబంధులును" మరియు యితర అవినీతి ప్రజలును "దేవుని రాజ్యమునకు హక్కుదారులు కారని" పౌలు కొరింథీయులకు తెలిపాడు (1 కొరింథీయులకు 6:9, 10). ఆ తరువాత అతడు యిలా అన్నాడు, "మీలో కొందరు అట్టివారైయుంటిరి గాని, ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని **ఆత్మ**యందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (11 వ.).

ముందు నీకు సలింగ లైంగిక సంబంధం ఉండియుండవచ్చు, లైంగిక ఆశలలో అబేధంగా కలిసిపోయే గుణం ఉన్న కొందరిని నేనెరుగుదును. త్రాగుబోతు తనానికి మనస్సు కలిగి ఆలాటి బీజముల పూర్వ చరిత్ర ఉన్న మనిషిని నేనెరుగుదును. ఏదో ఒక రకమైన పాపమునకు సిద్ధత ఎక్కువ మందికి ఉంటుంది; లేకుంటే అపవాది మనలను శోధించలేదు. ఆలాటిది ముందుగా ఏర్పరచుకొన్నది – సలింగ లైంగిక సంబంధం, అభేదంగా కలిసిపోయే లైంగిక సంబంధం, త్రాగుబోతు తనం, లేక మరి ఏ యితర పాపమునైనా రైటుగా చేయలేదు. మన బలహీనత విషయమై మనం ఎరిగియుండి, బలముకొరకు ప్రభువుమీద ఆధారపడడం నేర్చుకోవాలి (1 కొరింథీయులకు 10:13 చూడు).

సలింగ లైంగిక సంబంధాన్ని జయించడానికి మొదటి మెట్టు దాన్ని పాపముగా చూడడం.[34] "సలింగ లైంగిక సంబంధాన్ని రోగమని పిలవడం ఆ ఖాతాదారుని నిరీక్షణను హెచ్చు చేయలేదు. బైబిలు పిలిచినట్టే దాన్ని పాపమని పిలవడం నిరీక్షణను ప్రసాదిస్తుంది. సలింగ లైంగిక సంబంధులగు పాపులకు సహాయపడడంలో నిరీక్షణకంటే ప్రాముఖ్యమైన విషయం మరేదీ ఉండకపోవచ్చు."[35] సలింగ లైంగిక సంబంధి నిరీక్షణ ఎందుకు పొందగలడు? ఎందుకంటే, అతడు తన పాపమునుండి మారుమనస్సు పొందడానికి యిష్టపడితే, దేవుడతని తిరిగి చేర్చుకుంటాడు. పైగా, అతని బలహీనతను జయించే పోరాటంలో అతనితో ఉంటానని దేవుడు అభయమిస్తాడు. "ప్రభువు శోధింపబడువారికి సహాయము చేయువాడైయుంటారు" (హెబ్రీయులకు 2:18).

సలింగ లైంగిక సంబంధాన్ని జయించడం సులభమా? లేదు. నీవు సలింగ లైంగిక సంబంధంలో లోతుగా దిగియున్నట్టయితే, నమ్మదగిన, వృత్తి సంబంధమైన, పెంచే క్రైస్తవ సలహాదారుని సలహాను వెదకాలి.[36] నీవు మరి యింకేదైనా చేయి, "దేవునికి సమస్తము సాధ్యము" అనే సత్యాన్ని గట్టిగా చేపట్టాలి (మత్తయి 19:26). "నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" అనే పౌలు మాటలను మీకు మోటోగా ఉంచుకో (ఫిలిప్పీయులకు 4:13)!

## ముగింపు

తెర్తియుకు పౌలు 1:18–32ను డిక్టేట్ చేసినప్పుడు అతని కన్నులు మెరిసాయా? వెర్రిగా సాగుతున్న లోకాన్ని అతడు వర్ణించాడు ఎందుకంటే దాని పతితనపు ఊహలతోను, స్వార్థపరమైన కోర్కెలతోను అది దేవునికి బదులు ఆయన స్థానంలో వేరైన ఏర్పాట్లు చేసికొంది. పౌలు ఆలోచనలను Leslie C. Allen యిలా సంగ్రహం చేశాడు: "ప్రతి చోట అవ్యక్త స్థితి నిలిచియుంది. జంతువులు దేవతలయ్యాయి, పురుషుడు స్త్రీ అయ్యాడు, తప్పు రైటుగా మారిపోయింది. నిజ దేవుడు లేకుండ ప్రకృతి (స్వాభావికమైనది) అస్వాభావికంగా మారిపోయింది. సృష్టికర్త తృణీకరించబడ్డాడు, సృష్టి అవ్యక్త స్థితిలో నిలిచిపోయింది. ..."[37]


18నుండి 32 వచనాలవరకు గల మన స్టడీ తరువాత పాఠంలో ముగించబడుతుంది. ముగించడానికి ముందు, నేను ఒక హెచ్చరికనివ్వాలి. లైంగిక అపవిత్రతతో గాని, లేక సలింగ లైంగిక సంబంధాలు గాని నీకు లేకుంటే, ఈ పాఠం నీకు ఎక్కువ విలువ కలది కాదు. పౌలు లైంగిక సంబంధమైన పాపాన్ని ఖండిస్తున్నప్పుడు నీవు నీ తల ఆడిస్తావు. స్వనీతి విషయమై జాగ్రత్తగా ఉండి! 2వ అధ్యాయంలో పౌలు యిలా అన్నాడు: "కాబట్టి తీర్పు తీర్చు మనుష్యుడా, నీవెవడవైనను సరే నిరుత్తరుడవైయున్నావు. దేనివిషయములో ఎదుటివానికి తీర్పు తీర్చుచున్నావో దాని విషయములో నీవే నేరస్థుడవని తీర్పు తీర్చుకొను చున్నావు; ఏలయనగా తీర్పు తీర్చు నీవును అట్టి కార్యములనే చేయుచున్నావు" (1 వచనం). "నేను జారత్వం వ్యభిచారం ఎన్నడూ చేయలేదు, మరియు నేను సలింగ లైంగిక సంబంధిని కాను" అని నీవు ఆక్షేపణ చెప్పవచ్చు. కాకపోవచ్చు, కాని మోహపు చూపు నీవెప్పుడైనా చూచావా (మత్తయి 5:28)? సలింగ లైంగిక సంబంధం కలిగి యుండడంలో నీవు దోషివి కాకపోవచ్చు, కాని నీవు పాపం ఎప్పుడైనా చేశావా? పాపం పాపమేనని గుర్తుంచుకో. మనమందరము పాపులం; మనమందరం మరణానికి పాత్రులమే (రోమా 3:23; 6:23).

1:18–32లో పౌలు ఉద్దేశం అన్యజనుల లోకం పాపం చేసిందని ఒప్పించి, దేవుని కృపాకనికరములు దానికి అవసరమని చూపించడమే – నీవు పాపివైయున్నట్టయితే – అవును నీవు పాపివే – ఇప్పుడు చదివిన మూల వాక్యంలో వర్ణింపబడిన ఎవరికైనా దేవుని కృప ఎంత అవసరమో నీకును అది అంతే అవసరం! ఈ పాఠంలో, "విషాదకరమైన నిరాకరణ," "కలతచెందిన ఫలితాలు," మరియు "భయంకరమైన వినాశనం" అనేవాటిని గూర్చి మాట్లాడాను. అదియే కథ అంతం కానందుకు దేవునికి స్తోత్రములు. తరువాత, రోమా(పత్రిక)లో, "పులకరింపజేయు నివారణ": యేసు రక్తాన్ని గూర్చి పౌలు చెప్పాడు! నీ పాపం ఏలాటిదైనా, ఆ రక్తంచేత నీ పాపము శుద్ధీకరింపబడక పోయినట్టయితే, విధేయతతో కూడిన విశ్వాసంతో ప్రేమగా ప్రభువు చెంతకు రమ్మని నేను నిన్ను కోరుతున్నా (అపొస్తలుల కార్యములు 2:36–38) – నేడే!

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

మర్యాద హద్దులు దాటి వెళ్లకుండ తేటగాను, ఖచ్చితంగాను ఉండ యిందులో ప్రయత్నించాను. నీవు ఉన్న చోట బహిరంగంగా మాట్లాడడానికి ఏది తగియుందో అది ప్రకటించు. నీ శ్రోతలను అభ్యంతర పెట్టకుండ జాగ్రత్తపడు.

పాపము ఒక వ్యక్తిని జంతువులకంటె హీనునిగా చేస్తుంది. దీన్ని వివరించడానికి ఈ క్రింద పటం ఉంది:




1:24–28 మీద ఒక పాఠం, 1:28–32 మీద మరో పాఠము చేయవచ్చు. ఈ వచనాలను అవుట్‌లైన్‌గా చేసే ఒక విధానం: (1) విషాదకరమైన వాస్తవం: హద్దు మీరిన జీవితాలు (1:24, 26, 28); విషాదకరమైన ఫలితం: ప్రకృతి విరుద్ధమైన కామం (1:24–27); విషాదకరమైన రికార్డు: రుచిలేని జాబితా (1:28–32).

---

సూచనలు

[1]నీకు "మంచి వార్త, చెడ్డ వార్త" కథ ఏమైనా ఉంటే, దానితో నీవు ఈ పాఠాన్ని ప్రారంభించవచ్చు. [2]Adapted from Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 73; and Charles R. Swindoll, *Coming to Terms with Sin: A Study of Romans 1-5* (Anaheim, Calif.: Insight for Living, 1999), 16 మరియు అనేక రచనలనుండి సేకరించబడింది. [3]F. Buschel, *"Dido mi,"* in Geoffrey W. Bromiley, *Theological Dictionary of the New Testament*, ed. Gerhard Kittel and Gerhard Friedrich; trans. Geoffrey W. Bromiley, abr. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 166. [4]*The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, 1971), 302. [5]వారిని అప్పగించడంలో దేవుడు చురుకుగానే ఉన్నాడు (చురుకుదనం లేకుండ కాదు) అని అనేకమంది రచయితలు నొక్కి చెప్పారు. [6]D. Stuart Briscoe, *Mastering the New Testament: Romans*, The Communicator's Commentary Series (Dallas: Word Publishing, 1982), 48. [7]J. D. Thomas, Class Notes, *Romans*, Abilene Christian College (1955). [8]Richard Rogers, *Paid In Full: A Commentary on Romans* (Lubbock, Tex.: Sunset Institute Press, 2002), 33. [9]Bruce Barton, David Veerman, and Neil Wilson, *Romans*,

Life Application Bible Commentary (Wheaton, Ill.: Tyndale House Publishers, 1992), 31. [10]C. S. Lewis, *The Problem of Pain* (Oxford: N.p., 1940; reprint, New York: Macmillan Publishing Co., 1962), 127-28.

[11]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 384. [12]Friedrich Hauck, *"katharós,"* in Geoffrey W. Bromiley, *Theological Dictionary of the New Testament,* ed. Gerhard Kittel and Gerhard Friedrich; trans. Geoffery W. Bromiley, abr. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 381-82, అనేక ప్రయోగాలు యిందులో వివరించబడింది. [13]దేవుడు అంగీకరించు వివాహాలు, లేఖనానుసారమైన వివాహాలు అని నేను ఉపయోగించింది గుర్తుంచుకో. కొన్ని వివాహాలు దేవుడు అంగీకరించేవి కావు (మార్కు 10:11 చూడు). [14]NASBలో "had relations with" అని ఉంది, కాని "knew" అనేది అక్షరార్థమైన తర్జుమాయైయుంది. [15]"జారత్వము," "వ్యభిచారము" అనేవి కొన్నిసార్లు లైంగిక పాపాన్ని చూపడానికి విశాలంగా ఉపయోగించబడ్డాయి. [16]నీవు నివసించే నాగరికతలో యిది ఎలా ప్రతిఫలిస్తుందో ఉదాహరణలనిమ్ము. [17]"శరీరమును అపవిత్రపరచుకొనుట" అనేది సలింగ లైంగిక సంబంధానికి సంబంధించినదై యుండవచ్చు. అది తరువాత చర్చించబడింది. లేఖనానుసారము కాని ఏ లైంగిక సంబంధమైనా దేహాన్ని అపవిత్రపరచుతుందనే దానిమీద కొన్ని సాధారణమైన రిమార్కులు తగినవైయుంటాయి. [18]Vine, 16. [19]Ibid., 660, 567. [20]గ్రీకు మూలం యిక్కడ "స్త్రీ" అనే ఏకవచనాన్ని ఉపయోగిస్తుంది. అయితే "స్త్రీ" అంటే ఒక గుంపు అనే భావం. అందువలన ఎక్కువమంది తర్జుమాదారులు "స్త్రీలు" అనే బహువచనం ఉపయోగించారు.

[21]Morris, 92. [22]*The Analytical Greek Lexicon,* 62. [23]J. Schneider, *"schēma,"* in Geoffrey W. Bromiley, *Theological Dictionary of the New Testament,* ed. Gerhard Kittel and Gerhard Friedrich; trans. Geoffery W. Bromiley, abr. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 1129. [24]Vine, 205. [25]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 66-67. [26]Ibid., 62. [27]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 78. [28]William Barclay, *The Letter to the Romans,* rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 25. [29]"Morality and Homosexuality," *Wall Street Journal* (24 February 1994): A 18. [30]Bobby Dockery, "Homosexuality" (tract) (N.p.: Gospel Tracts International, n.d.).

[31]Charles Swindoll, "Sinnerama in Panorama" (Part 2) (Anaheim, Calif.: Insight for Living, 1976), cassette. [32]F. LaGard Smith, "The Gay-is-Good Sales Pitch Is a Rip-Off," *Gospel Advocate* (2 March 1978): 132. [33]Barton, Veerman, and Wilson, 36. [34]Swindoll, *Coming to Terms with Sin,* 26. [35]Ibid., 6. [36]Barton, Veerman, and Wilson, 36. [37]Leslie C. Allen, "Romans," in *New International Bible Commentary,* ed. F. F. Bruce (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1979), 1319.

# సలింగ లైంగిక సంబంధపు "వ్యాఖ్యం"

సలింగ లైంగిక సంబంధపు జీవిత విధానాలకు కట్టుబడిన అనేకులు సలింగ లైంగిక సంబంధాన్ని గూర్చి బైబిలు ఏమి చెప్తుతుందో దాన్ని అలక్ష్యం చేశారు; ఆలాటి ఉపదేశం "ప్రస్తుతానికి సంబంధం లేనిదైయున్నట్టు" వారు భావిస్తారు. ఏదియెలాగున్నా, కొందరైతే, దేవునిని, బైబిలును గౌరవించని వారి యౌవ్వన దినాల్లో నేర్పించబడ్డారు. గనుక, సలింగ లైంగిక సంబంధాలను గూర్చి లేఖనాలతో పెనుగులాడతారు. రోమా 1:26, 27ల వంటి మూల వాక్యాలను "వివరించి వేసే" ప్రయాసలు జరిగాయి. ఆలాటి ప్రయాసల్లో ఒకటి "దేవుడు వారిని అప్పగించెను" అనే పాఠంలో ప్రస్తావించబడింది. ఈ క్రింది యితర వాదనల మాదిరులు, వాటితో బైబిలు సమాధానాలు యివ్వబడ్డాయి.

*వాదం 1: "సలింగ లైంగిక సంబంధం తరచుగా 'సోడమి' అని పిలువబడింది; కాని సొదొమ మనుష్యుల పాపం సలింగ లైంగిక సంబంధమైనది కాదు. దానికి బదులు, ఆతిథ్యము చేయని దోషులు లేక సామూహిక బలత్కారులు కావచ్చు."*

జవాబు: "యెహెజ్కేలు దృష్టాంతములలోని ఒకదానిలో, సొదొమవారి పలు పాపాలను అతడు ప్రస్తావించాడు (16:49, 50), కాని సొదొమ మనుష్యుల పాపం పురుషులు పురుషులతో లైంగిక సంబంధాలు కలిగియుండడంలో అవమానకరమైన వారుగా ఉన్నారు (ఆదికాండం 19:5 చూడు)."

*వాదం 2: "ప్రాముఖ్యమైన బైబిలు వ్యక్తులు (హోమో సెక్సువల్స్) సలింగ లైంగిక సంబంధులు. ఉదాహరణకు, 1 సమూయేలు 18:1 ప్రకారం, దావీదు, యోనాతానులు ఒకరినొకరు ప్రేమించుకున్నారు."*

జవాబు: "బైబిలు వ్యక్తులు పాపం చేశారన్న వాస్తవం దాన్ని రైటు చేయలేదు, కాని అది సలింగ లైంగిక సంబంధం కాదు. దావీదు పరలింగ లైంగిక సంబంధం కలవాడు, అతడు స్త్రీలచే బలీయంగా ఆకర్షింపబడ్డాడు (2 సమూయేలు 11:2). యోనాతాను పట్ల అతని ప్రేమ స్నేహ సంబంధమైనది. నేను నిన్ను ప్రేమిస్తున్నా (యోహాను 13:34). కాని అది నన్ను సలింగ లైంగిక సంబంధినిగా చేయదు."

*వాదం 3: "సలింగ లైంగిక సంబంధం చెడ్డదై ఉండినట్టయితే, యేసు దాన్ని ఖండించేవారే, కాని ఆయన దాన్ని ఖండించలేదు."*

జవాబు: "లైంగిక పాపాన్ని ఆక్షేపించి యేసు నిరాకరించడంలోనే సలింగ లైంగిక సంబంధం చేర్చబడింది (మత్తయి 5:27, 32లను చూడు). అంతేగాక, పురుషుడును, స్త్రీయు (వివాహమందు) 'ఏక శరీరమగుదురనే' దేవుని సంకల్పాన్ని ఆయన నొక్కి చెప్పారు (మత్తయి 19:4). పైగా, యేసు యొక్క అపొస్తలుల బోధ వాస్తవంగా యేసు బోధయైయుంది (లూకా 10:16; రోమా 1:26, 27 చూడు)."

*వాదం 4: "రోమా 1:26, 27లో పౌలు ఉద్దేశం సలింగ లైంగిక సంబంధాన్ని తప్పని ఖండించడం కాదు, కాని దేవుని నీతి యొక్క మానవ అవసరతను చూపించుటయై ఉంది."*

జవాబు: "దేవుని నీతిని స్థాపించుట కొరకైన అవసరతకు పాప భరితమైన మానవ జాతి ఎలాగయ్యిందో పౌలు సూచించాడు. ఈ పాప భూయిష్టతలోని ప్రాథమిక ఉదాహరణ, సలింగ లైంగిక సంబంధమైయుంది."

*వాదం 5: "రోమా 1:26, 27లో, (యిష్టం లేని పిల్లలవంటి) మరొకరి మీద బలత్కారమైన లైంగిక సంబంధం పౌలు మనస్సులో ఉంది. 'సమ్మతిపడిన యిద్దరు వయస్కుల' మధ్య లైంగిక సంబంధాన్ని అతడు ఖండించలేదు."*

జవాబు: " 'పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు ... ఒకరి యెడల ఒకరు కామతప్తులైరి' (27 వచనం). ఇది అన్యోన్య సలింగ లైంగిక సంబంధం. వచనం 27 'అటువలె' అని ఆరంభిస్తుంది. స్త్రీలు మరియు పురుషులు సలింగ లైంగిక సంబంధాలను కలిసి ప్రయత్నిస్తున్నారు. పౌలు యిరువురికి సంబంధించిన సలింగ లైంగిక సంబంధాన్ని, అది స్త్రీలతో స్త్రీలైనా, పురుషులతో పురుషులైనా తప్పని ఖండించాడు."

*వాదం 6: "రోమా చక్రవర్తులు మరియు గొప్ప తత్వ శాస్త్రవేత్తలతో కూడ అనేక మంది ప్రముఖులు సలింగ లైంగిక సంబంధం గలవారే."*

జవాబు: "అవును, మరియు పౌలు వారిని తప్పని ఖండించాడు వారికి సంబంధించిన సమాజముల నైతిక గుణమును మార్గం తప్పినవారి తప్పుడు ప్రవర్తన నాశనం చేయడంలో ఒక కారణమైయుంది."